| | |
|---|---|
| 92. బోగీలు-ప్రదేశాలు-భూమి-ఆకాశం-పంచభూతాలు-పరమాత్మ | 2 |
| 93. ప్రశ్న-సమాధానం | 5 |
| 94. ప్రయాణం | 7 |
| 95. క్రీడ సత్యం | 9 |
| 96. జగత్తు మాయా కాదు, మిథ్యాకాదు, కలా కాదు. | 10 |
| 97. కర్త-కర్మ-క్రియ | 12 |
| 98. నిశ్చలత-ఎరుక | 13 |
| 99. రెండే ఉత్తమ ఉపాయాలు | 14 |
| 100. దైవేచ్ఛ | 15 |
| 101. మిథ్యానేను | 15 |
| 102. కోపం | 16 |
| 103. ప్రయోజనం-పురుషప్రయత్నం – ప్రారబ్ధం – భగవదిచ్ఛ | 17 |
| 104. ఆధ్యాత్మిక లక్ష్యం | 18 |
| 105. భగవదిచ్ఛ-నాకు తెలియదు | 19 |
| 106. శక్తి సహిత జ్ఞానం-జ్ఞానసహిత శక్తి-సిద్ధులు | 20 |
| 107. పోలిక-ఎలా పొందాలి | 21 |
| 108. ఆత్మప్రకాశంలోని కిరణాలు ఆలోచనలు | 22 |
| 109. బుద్ధి-కర్మ-పాత్ర-దర్శకుడు | 24 |
| 110. సృష్టి దేవుడు-ప్రపంచదర్శనమే భగవద్దర్శనం | 25 |
| 111. అహంకారం ఉండడం దోషమేమీ కాదు | 26 |
| 112. గురుదృష్టి-దైవదృష్టి | 29 |
| 113. స్వస్వరూపానుభవము | 31 |

మనస్సును లేకుండా చేయడం అంటే

'ఆత్మకు విడిగా దానికి ఉనికి లేదు'

అని గ్రహించడమే.

ఆత్మప్రకాశంలోని కిరణాలు ఆలోచనలు...

************************

**109. బుద్ధి-కర్మ-పాత్ర-దర్శకుడు**

బుద్ధిః కర్మానుసారిణి...

కర్మలను బట్టి బుద్ధి ఉంటుంది అనేది ప్రాచీనసూక్తి.

బుద్ధిని బట్టే కర్మలు ఉంటాయి అనేది దేవుని సూక్తి.

* * *

తెర వెనుక ఉండే దర్శకుని(దేవుని) యొక్క

బుద్ధిని(స్వేచ్ఛాసంకల్పాలను) అనుసరించే...

తెర ముందు ఉండే పాత్రల(జీవుల) కర్మలు ఉంటాయి...

* * *

కర్త - పరమేశ్వరుడు.

కర్మ - జడం.

అంటారు భగవాన్ ఉపదేశసారంలో.

* * *

ఏ కర్మలను అనుభవించడం కోసంగా

ఈ దేహం(ఈ పాత్ర) లభించిందో

వాటిని అనుభవించే తీరాలి.

వాటిని వదిలేయడం అనేది

వ్యక్తి(పాత్ర)యొక్క ఇష్టాయిష్టాల మీద

ఏ మాత్రమూ ఆధారపడి ఉండదు.

అదంతా భగవదిచ్ఛ(దర్శకుని ఇచ్ఛ) మేరకే ఉంటుంది.

* * *

పాత్ర చిన్నదా? పెద్దదా? అనేది దర్శకుని దృష్టిలో ఉండదు.

ప్రతి పాత్రా అవసరం నిమిత్తమే ప్రవేశపెడతాడు.

తన దృష్టిలో అన్నీ ముఖ్యమే...

దర్శకుడు ఆయా పాత్రల ద్వారా తన ప్రయోజనాన్ని

(తన స్క్రిప్ట్ ప్రకారం) నెరవేర్చుకుంటాడు...

పాత్రలను విడివిడిగా చూసినప్పుడు అసంపూర్ణంగానే కనిపిస్తుంది...

మొత్తం కలిపి చూసినప్పుడు రసమయంగానే ఉంటుంది.

సృష్టి యొక్క మొత్తపు ప్రయోజనము...

ఆ మొత్తపు రసానుభూతి...

ఆ ఏకత్వానుభవము...

ఒక్క సృష్టికర్తకు తప్ప ఎవరికీ ఆ అవకాశం లేదు...

సృష్టి ఎందుకు? అన్న ప్రశ్న మనకు అవసరం లేదు...

సృష్టిరహస్యాన్ని -

మనం ఎప్పటికీ తెలుసుకోలేము...

అని తెలుసుకోవడమే జ్ఞానం.

* * *

పాత్రల సమూహం నాటకం.

మరల సమూహం యంత్రం.

అవయవ సమూహం శరీరం.

జీవుల సమూహం దైవం.

* * *

ధర్మ పరంగా-

జీవితాన్ని రసమయంగా అనుభవించు...

జీవితప్రయోజనం నీది కాదు విచారించకు...

******************

**110. సృష్టే దేవుడు-ప్రపంచదర్శనమే భగవద్దర్శనం**

దేవుడు అంటూ ఒకడు ఉండి,

వాడు పనిగట్టుకుని ఈ సృష్టి చేశాడు అంటే,

"ఎందుకు" చేశాడు? అనే ప్రశ్న వస్తుంది.

దేవుడు సృష్టి చేయడం కాదు,

